తునికాకు ధర పెంపునకు వినతి

పాల్వంచ, మార్చి 7: తునికాకు కట్ట ధర పెంచాలని, ఇతరత్రా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌కు సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) నాయకులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, గోనెల రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్ పాల్గొన్నారు.

నకిలీ పాస్ పుస్తకాలపై విచారణ జరపాలి

దమ్మపేట , మార్చి 7: దమ్మపేట రెవిన్యూ కార్యాలయం నుంచి నకిలీ పాస్ పుస్తకాలు జారీ కావడంపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తుడుందెబ్బ నాయకులు శుక్రవారం తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. తంబళ్ల రవిప్రసాద్, కొలికపోగు కాంతారావు, భూషణం, వాడే లక్ష్మి, వాడే కన్నమ్మ, వాడే చిన్న పాల్గొన్నారు.

రైతు సంఘం మహాసభ

పాల్వంచ, మార్చి 7: తెలంగాణ రైతు సంఘం పాల్వంచ మండల ప్రథమ మహాసభ శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగింది. జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, నాయకులు చంద్ర నరేంద్రకుమార్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నిమ్మల రాంబాబు, నరాటి రమేష్, వేములపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 7: స్థానిక మొర్రేడు వాగు బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి వాహనాలను ఎస్సై రమణారెడ్డి తనిఖీ చేశారు. అనుమానిత వస్తువులున్న వాహనాలను స్టేషన్‌కు తరలించారు.

వేతన బకాయిలు విడుదల చేయాలి

దమ్మపేట, మార్చి 7: పంచాయతీ కార్మికుల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. పిట్టల అర్జున్, విజయలక్ష్మి, యశోద తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై తనిఖీలు

అశ్వారావుపేట, మార్చి 7: జిల్లావ్యాప్తంగా విద్యుత్ చౌర్యం పరిశీలనకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ కె.వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ చోరులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేట, మార్చి 7: విద్యుత్ సబ్ స్టేషన్ల మరమ్మత్తుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిస్కం ఏడీఈ వెంకటరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట, నారాయణపురం, వినాయకపురం, గంగారం సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు సరఫరా ఉండదని వివరించారు.

పీజీ ప్రవేశ పరీక్షలపై అవగాహన

అశ్వారావుపేట, మార్చి 7: పీజీ ప్రవేశ పరీక్షపై స్థానిక వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు గురు, శుక్రవారాల్లో విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ జి.కృష్ణ ప్రసాద్ శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్, ఎస్సీ-ఎస్టీ సెల్ ఇన్‌చార్జ్ కె.కోటేశ్వర్, కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ పి.శ్రీలత, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ తేజ, డాక్టర్ దీపక్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రూనింగ్ పనులు ప్రారంభించాలి

ఇల్లెందు రూరల్, మార్చి 7: బీడీ ఆకుల సేకరణను వెంటనే ప్రారంభించి, ప్రూనింగ్ పనులను చేపట్టాలన్న డిమాండుతో సీపీఐ-ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు శుక్రవారం మండలంలోని కొమరారం ఫారెస్ట్ రేంజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రేంజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. పొడుగు నర్సింహారావు, మోతీలాల్, మోకాళ్ళ కృష్ణ, మాలు, జోగా కృష్ణ, కుంజా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి నిరసన

ఇల్లెందు/ఇల్లెందు రూరల్, మార్చి 7: గత నెల 27న జగిత్యాల జిల్లా వడ్డేలింగాపూర్‌కు చెందిన ఆశా వర్కర్‌పై దుండగుడు లైంగిక దాడి చేయడాన్ని నిరసిస్తూ, అతడిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు శుక్రవారం ఇల్లెందులో ప్రదర్శన నిర్వహించారు. అబ్దుల్ నభి, ఉమాదేవి, తాళ్ళూరి కృష్ణ, నజీమా, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్, మార్చి 7: సీపీఐ-ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నేత రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభ వాల్ పోస్టర్‌ను ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి శుక్రవారం సీహెచ్‌పీ బస్తీలో ఆవిష్కరించారు. నాయకులు తోడేటి నాగేశ్వరావు, సారంగపాణి, రాసుద్దీన్, మోహన్‌రావు, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ఇల్లెందు రూరల్, మార్చి 7: మండలంలోని సుభాష్‌నగర్ పంచాయతీలో కొన్నాళ్లుగా భిక్షాటన చేస్తున్న అనాథ శుక్రవారం మృతిచెందాడు. మృతదేహాన్ని సీఐ సత్యనారాయణ పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి తాళం

అశ్వారావుపేట రూరల్, మార్చి 7: మండలంలోని గుమ్మడవల్లి అంగన్‌వాడీ కేంద్రంలోని ఇద్దరు టీచర్లు సమయ పాలన పాటించడం లేదంటూ స్థానికులు కొందరు శుక్రవారం ఆ కేంద్రానికి తాళం వేశారు. సూపర్‌వైజర్ సౌజన్యకు ఫిర్యాదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS28TA9433- BAJAJ RE CNG BS6- 2022
2). TG28T1422 - APE AUTO DX CLS BS6- 2024
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పశువుల వ్యాన్ సీజ్

అశ్వారావుపేట, మార్చి 7: పశువులను తరలిస్తున్న వ్యాన్‌ను పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు, ఒడిశా రాష్ట్రం నవరంగపూర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న పశువుల వ్యాన్‌ను ఆపారు. పశువుల తరలింపునకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అందులోని 38 ఎద్దులను, 18 ఆవులను పాల్వంచ గోశాలకు తరలించారు. వ్యాన్ డ్రైవరైన రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండలం మేడిగడ్డ తండాకు చెందిన నునావత్ భాస్కర్‌పై, వాహన యజమాని రవీంద్రపై కేసు నమోదు చేశారు. ఎస్సై యయాతి రాజు దర్యాప్తు జరుపుతున్నారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కొత్తగూడెం గణేష్ టెంపుల్: సన్మానం అందుకుంటున్న ఉపాధ్యాయినులు, చుంచుపల్లి: మహిళలకు సన్మానం, పాల్వంచ రూరల్: ఆటల పోటీల్లో ఉద్యోగినులు

అశ్వారావుపేట: మహిళా రైతులకు మెమెంటోలు ఇస్తున్న ఆయిల్‌ఫెడ్ ఎండీ యాస్మిన్ బాషా

'ఆమె'కు సన్మానం

'ఆమె'- అబల కాదు, సబల..! వ్యక్తి కాదు.. శక్తి..!! సకల రంగాల్లోనూ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నది. ఇదీ-అదీ అని లేదు, అన్నింటా ముందుంటున్నది. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందుగా శుక్రవారం సన్మానం అందుకున్నది.
-'నమస్తే' నెట్‌వర్క్, మార్చి 7

దుమ్ముగూడెం: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఇల్లెందు రూరల్: సన్మానం అందుకుంటున్న ఉపాధ్యాయినులు, టేకులపల్లి: ఐసీడీఎస్ అధికారి స్వర్ణలత లెనినాకు సన్మానం, ఇల్లెందు: మహిళలకు సన్మానం

ఆళ్లపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శకుంతల, మణుగూరు టౌన్: మహిళా ఉపాధ్యాయులకు సన్మానం, పర్ణశాల: ఉపాధ్యాయులకు సన్మానం

ఆలయ ప్రతిష్ఠకు రేగాకు ఆహ్వానం

రేగా కాంతారావుకు ఆహ్వానపత్రిక అందిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

అశ్వాపురం, మార్చి 7: అశ్వాపురం గ్రామంలో ఆదివారం జరుగనున్న సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి రావాలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, గ్రామస్తులు కాసరబాద శ్రీనివాస్, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కమటం నరేశ్ పాల్గొన్నారు.

బ్యూటీపార్లర్ ప్రారంభం

బ్యూటీ పార్లర్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్

కొత్తగూడెం అర్బన్, మార్చి 7: పట్టణంలోని 30వ వార్డు మధుర బస్తీలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి పథకం కింద ఏర్పాటైన బ్యూటీపార్లర్‌ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ప్రారంభించారు. ఎస్‌బీఐ మేనేజర్ రవికుమార్, డీఎంసీ రాజేష్, స్త్రీ నిధి ఆర్‌ఎం శ్రీనివాస్, టీఎంసీ వెంకటేశ్వర్లు, సీవోలు మౌలాల్, సరిత, శాంతకుమార్, ఆర్‌పీ శారద పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

బూర్గంపాడు, మార్చి 7: మండలంలోని సోంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సారపాక గ్రామంలో కోయగూడెం పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

సీతారామచంద్రస్వామి దేవస్థానం భూమి వేలం

రాములును సత్కరిస్తున్న రైతులు

అశ్వాపురం, మార్చి 7: మండలంలోని నెల్లిపాక బంజరు గ్రామంలో సీతారామచంద్రస్వామికి చెందిన మూడు ఎకరాల పొలం లీజుకు ఇచ్చేందుకు గురువారం భద్రాచలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో వేలం నిర్వహించారు. వేలంలో పలువురు రైతులు పోటీపడగా మల్లెలమడుగు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు విభాగం నాయకుడు పొడిశెట్టి రాములు ఏడాదికి రూ.1.66 లక్షల చొప్పున మూడేళ్లకు రూ.4.98లక్షలకు వేలం పాటను దక్కించుకున్నారు. అనంతరం వేలంలో పాల్గొన్న రైతులు రాములును సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

అశ్వారావుపేట, మార్చి 7: రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక కాకతీయ గేటు వద్ద ప్రధాన రహదారి పక్కన లారీ ఆగి ఉంది. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నుంచి ఖమ్మం వెళుతున్న ఐషర్ వ్యాన్.. ఎదురుగా వచ్చిన ఆటోను తప్పించబోయి, ఆగి ఉన్న లారీని ఢీకొంది. వ్యాన్ క్యాబిన్ ధ్వంసమైంది. అందులో డ్రైవర్ శ్రీనివాసరావు ఇరుక్కుపోయాడు. అతడిని ఎస్సై రామ్మూర్తి, స్థానికులు కలిసి క్రేన్ సాయంతో బయటకు తీశారు. తీ వ్రంగా గాయపడ్డ డ్రైవర్‌ను అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న పోస్టల్ డీడీ

భద్రాచలం, మార్చి 7: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారినికి శుక్రవారం పోస్టల్ డీడీ వీణ కుమారి దర్శించుకున్నారు. అంతరాలయంలో ఆర్జిత సేవలో భాగంగా అర్చకులు స్వర్ణ తులసి పూజ నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనాన్ని వైదిక సిబ్బంది నిర్వహించారు. అనంతరం నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణాన్ని జరిపారు. కార్యక్రమంలో ఈవో ఎల్.రమాదేవి, ఆలయ పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, భక్తులు పాల్గొన్నారు.

రామయ్య సన్నిధిలో పోస్టల్ డీడీ వీణ కుమారి

పర్ణశాల రామున్ని దర్శించుకున్న పోస్టల్ డీడీ

పర్ణశాల, మార్చి 7: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల రామున్ని ఇండియన్ పోస్టల్ శాఖ న్యూఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టెక్నాలజీ ఆఫ్ పోస్టల్ డిపార్ట్‌మెంట్ వీణాకుమారి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పంచవటి, నారచీరెల ప్రాంతాన్ని సందర్శించారు. ఆమె వెంట ఖమ్మం పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి, ఆఫీస్ సూపరింటెండెంట్, ఖమ్మం సుమన్ గౌడ్, భద్రాచలం పోస్టల్ ఏఎస్పీ అశోక్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు ఉన్నతంగా రాణించాలి

కరకగూడెం, మార్చి 7: గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపర్చుకుంటూ ఉన్నతంగా రాణించాలని కరకగూడెం ఎస్సై రాజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లగూడెం గ్రామ పరిధిలో గల ముసలమ్మ తల్లి జాతరను పురస్కరించుకుని రెండు జిల్లాల వీపీఎల్-4 సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. యువత చెడుఅలవాట్లకు బానిస కాకుండా చదువు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ బోడ ప్రశాంత్, జాతర నిర్వాహకులు వెంకప్పారావు, నాగేశ్వరరావు, సూరయ్య, భిక్షపతి, రంజిత్, కృష్ణ, విశ్వనాథం పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై రాజేందర్

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

బూర్గంపహాడ్, మార్చి 7: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల పారిశుధ్య పనులు చేస్తూ ప్రజలకు సేవ చేస్తున్న కార్మికుల సమస్యలను గుర్తించాలన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇంత వరకు హామీలు నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాండవుల రామనాథం, కో కన్వీనరు గుంటక కృష్ణ, రైతు సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, పూరీల దయయంతి, సునీత, స్వరూప.రాణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లు

సోమయ్యకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

మణుగూరు టౌన్, మార్చి 7: మండలంలోని అశోక్‌నగర్‌బస్తీకి చెందిన లో రెంటాల సోమయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్‌లు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో వట్టం రాంబాబు, ఎడవెల్లి వెంకటయ్య, బర్మావత్ నర్సింహారావు, ఖమ్మంపాటి శ్రీను, మేకల రవి, మౌలానా, పాయం నర్సింహారావు ఉన్నారు.

సోమయ్య భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారితో మొక్కలు నాటించిన న్యాయమూర్తి

భద్రాచలం, మార్చి 7: భద్రాచలం, బూర్గంపాడు పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారితో సామాజిక సేవలో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటాలని భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయమూర్తి శివనాయక్ తీర్పు చెప్పారు. ముద్దాయిలు జరిమానాతో పాటు కోర్టు పరిసరాల్లో శుక్రవారం వివిధ రకాల మొక్కలు నాటారు.

మొక్కలు నాటుతున్న న్యాయమూర్తి

రాపల్లి మేజర్ కాల్వ భూములను పరిశీలించిన అధికారులు

వైరాటౌన్, మార్చి 7: వైరా ఎన్నెస్పీ రాపల్లి మేజర్ ఆయకట్టు పరిధిలో ఉన్న అష్టగుర్తి, గొల్లెనపాడు, వల్లాపురం గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న ఇతర ఆరుతడి పంటలను నీటి ఎద్దడి ఏర్పాడింది. శుక్రవారం తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ అష్టగుర్తి గ్రామం వెళ్లి మొక్కజొన్న ఇతర ఆరుతడి పంటలను పరిశీలించారు. గత శనివారం వరకు నీరు విడుదల చేశారని, కాని ఎండల తీవ్రతకు మొక్కజొన్న పంటకు తక్షణం నీరు అవసరమని, ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులకు వివరించారు. తహసీల్దార్ వైరా నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాసరావుతో ఫోన్‌లో మాట్లాడి శనివారం వైరా ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయించేందుకు ఒప్పదించారు. రైతులతో మాట్లాడుతూ శనివారం నీళ్ళు వస్తాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. మరల ఒకసారి వచ్చి పంట పొలాలను పరిశీలిస్తామని తెలిపారు.

నేడు లోక్ అదాలత్

కొత్తగూడెం అర్బన్, మార్చి 7: జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు. కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

మొర్రేడు వాగు ఆక్రమణపై పరిశీలన

లక్ష్మీదేవిపల్లి, మార్చి 7: మండలంలోని మొర్రేడు వాగు స్థలాన్ని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తున్నది. దీనిపై ఫిర్యాదులు అందడంతో ఆ ప్రహరీని ఆర్ఐ శుక్రవారం పరిశీలించి, నిర్మాణ పనులను నిలిపివేయించారు. సర్వే నిర్వహిస్తామని, వాగు స్థలంలోనే గోడ నిర్మిస్తున్నట్లుగా తేలితే చర్యలు తీసుకుంటామని అన్నారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

పాల్వంచ, మార్చి 7: వేసవిలో కరెంట్ కష్టాలను నివారించేందుకు పాల్వంచ పట్టణంలో కొత్తగా సుమారు 20 ట్రాన్స్‌ఫార్మర్లను స్థానిక సబ్ స్టేషన్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఐటీడీఏ కాంప్లెక్స్, కేఎస్పీ రోడ్, రాంనగర్, బాపూజీనగర్, వనమా నగర్, వికలాంగుల కాలనీ, నెహ్రూ నగర్, శాస్త్రి రోడ్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే కొన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు.

మణుగూరులో..

మణుగూరు టౌన్, మార్చి 7: మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సుందరయ్యనగర్ 1, వినాయక నగర్ 1, సమితి సింగారం పరిధిలో 4 కొత్త 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను శుక్రవారం ఏర్పాటు చేశారు.

పిల్లల సామర్థ్యాల పరిశీలనకు సర్వే

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 7: భాష, గణితం అంశాల్లో రెండవ తరగతి పిల్లల ప్రాథమిక స్థాయిని అంచనా వేసేందుకు జిల్లాలోని 50 పాఠశాలల్లో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు ఎఫ్ఎల్ఎన్ శాంపిల్ సర్వే జరగనుంది. ఇందుకోసం 55 మంది క్షేత్ర పరిశీలకులకు కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో రెండు రోజుల శిక్షణ శుక్రవారం ప్రారంభమైంది. జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలను నియంత్రించాలి

భద్రాచలం, మార్చి 7: ఏజెన్సీ గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యం, బెల్టు షాపులు యథేచ్ఛగా ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపిస్తున్నారని, వాటిని నియంత్రించాలని మహాజన సమితి మండల అధ్యక్షుడు చింత ఆదినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అశోకనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మద్యం విచ్చలవిడిగా లభించడం వలన బడుగు బలహీన వర్గాల ప్రజలు మద్యానికి బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బాలికల ఉన్నత పాఠశాలకు వస్తువుల అందజేత

భద్రాచలం, మార్చి 7: పట్టణంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రూ.25 వేలు విలువ చేసే వస్తువులను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమ, తెలంగాణ సీనియర్ సిటిజన్ కార్యదర్శి బీ.వెంకటేశ్వరరావు, ఎంవీఎస్ఎస్ నారాయణ, నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదోతరగతి హాల్ టికెట్లు సిద్ధం

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 7: పదోతరగతి బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటిని అధికారులు వెబ్‌సైట్‌లో శుక్రవారం ఉంచారు.

ఎమ్మెల్యే జారే పర్యటన

దమ్మపేట, మార్చి 7: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం దమ్మపేటలో పర్యటించారు. అర్బన్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. స్థానిక జయలక్ష్మి థియేటర్ నుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు అధికారులు, నాయకులతో కలిసి శ్రమదానం చేశారు. చెత్తాచెదారం తొలగించారు.

ములకలపల్లిలో..

ములకలపల్లి, మార్చి 7: మండలంలోని చాపరాలపల్లిలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో రేవతి, డీఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, మార్చి 7: మండలంలోని పాతరెడ్డిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పరువు హత్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం

భద్రాచలం, మార్చి 7: సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలపై దాడులు పరువు హత్యలు, అత్యాచారాలు జరగడం దారుణమైన విషయమని, దానికి వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం భద్రాచలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నా మహిళల్ని కాపాడలేకపోతున్నాయని, రాజ్యాంగం కూడా కాపాడలేకపోతోందని అన్నారు. బీజేపీ నరేంద్రమోదీ నాయకత్వంలో మోదీ ప్ర